ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 19-04-2026 పేజీలు : 16

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపంతో
# భగభగలు




- ఉక్కపోతతో శతమతమవుతున్న ప్రజలు,
- ఉదయం 11 గంటలకే నిర్మానుష్యం అవుతున్న రోడ్లు, మేడ్చల్ మల్కాజ్గిరి

7 పేజీలో...

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి

### -ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ: బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు.

ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు.

16 పేజీలో...



# జనాభా గణనతోనే దేశాభివృద్ధి

- డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్

-దుండిగల్‌లో ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు ముమ్మర శిక్షణ..

-మే 11 నుండి మొదటి విడత ప్రక్రియ ప్రారంభం

4 పేజీలో...

# విజన్ ఆంధ్ర కథనానికి స్పందన

### – గరిడేపల్లి వేబ్రిడ్జ్ మోసంపై అధికారుల ఉక్కుపాదం..!

గరిడేపల్లి, ఏప్రిల్ 18: విజన్ ఆంధ్ర అక్షరానికి ఉన్న శక్తిని చాటుతూ, బాధితుల పక్షాన నిలిచిన 'విజన్ ఆంధ్ర' కథనం జిల్లా యంత్రాంగంలో పెను సంచలనాన్ని సృష్టించింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర వేబ్రిడ్జ్ అక్రమాలపై ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. రైతు గండు సతీష్‌కు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తేవడమే కాకుండా, వ్యవస్థలోని లోపాలను ఎండగట్టిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది అసలు ఏం జరిగింది? కేస్ స్టడీ వెలిదండ గ్రామానికి చెందిన రైతు గండు సతీష్ తాను పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో



తాళ్ళ మల్కాపురం వేబ్రిడ్జ్‌పై తూకం వేశారు.

9 పేజీలో...

# నకిలీ డాక్టర్‌ను పట్టుకున్న డి.ఎం.హెచ్.ఓ. డా.శ్రీధర్

బూర్గంపాడు మండల ప్రతి ఏప్రిల్ 18( విజన్ ఆంధ్ర ) నకిలీ డాక్టర్ని పట్టుకున్న DMHO dr శ్రీధర్ బంజర్ పిహెచ్ వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో నాగిని పోలురెడ్డిపాలెం ఆకస్మగ తనిఖీలు చేసిన ఎతీ శ్రీధర్ ఐవీసూ మెడికల్ ఆఫీసర్ మొరంపల్లి PHC వారి బృందంతో ఆర్ఎంపి వైద్యున్ని నేత గాని విజయ్ కుమార్ తన క్లినిక్ ని సందర్శించారు వారికి అతి అందుకే అధిక మోతాదులో హైయర్ యాంటీబెటిక్ స్టెరేట్ ఇంజక్షన్లు అజ బాటిల్స్ అతిగా మోతాదులు దొరికాయి అంతేకాకుండా ఆ వైద్యుడు విజయ్ చిన్న పెద్ద తేడా లేకుండా వచ్చిన వారికి వచ్చినట్లు హారే డోస్ ఇంజక్షన్ పెడుతున్నారని వారికి సమాచారం తెలిసింది సమాచారం అందుకుని వచ్చినవారు నకిలీ డాక్టర్ని పట్టుకున్నారు నకిలీ డాక్టర్ అతనివైఫోకస్ నోటీసు జారీ చేశారు. మహానుభావుడు సొంతంగా మెడికల్ షాప్ పెట్టుకున్నాడు. రాజు నేనే మంత్రి నేనే అంటున్నాడు ఇలాంటి మోసగాన్ని చట్టపరమైన కేసు నమోదు చేసి మెడికల్ షాప్ లైసెన్స్ కూడా రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# అన్ని వర్గాలకు అధికారం రావాలన్నదే మా ధ్యేయం

- సామాజిక, సర్వోదయ తెలంగాణ కోసం పోరాటం చేస్తా,
- ప్రతి కష్టాన్ని పాఠంగా నేర్చుకుంటూ కసిగా లక్ష్యం వైపు పయనిస్తున్నా,
- ఆయన అనుచరులు మాకు మద్దతు తెలపటం ఆనందంగా ఉంది,
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,
- జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు,

8 పేజీలో...



## బ్రిడ్జి పనులు ప్రారంభం



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 18-04-2026: ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు, వాహనదారులు, రైతుల సమస్యలకు పరిష్కారం దిశగా ముఖ్యమైన అడుగు పడింది. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సాకర్ కోళ్ల బ్రిడ్జి (ఎల్లికల్ రోడ్ బ్రిడ్జి) నిర్మాణ పనులను శనివారం ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మెన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ హాజరై పనులకు శ్రీకారం చుట్టారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభమవడంతో పాటు రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, ఏఈ, మాజీ కౌన్సిలర్ రవీందర్, నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

### -ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



వాజేడు,ఏప్రిల్18(విజన్ ఆంధ్ర): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. "అరైవ్-అలైవ్"కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మవరం గ్రామంలో స్థానిక యువతకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా తలకు గాయాలయ్యే అవకాశాలు ఉన్నాయని, హెల్మెంట్ ధరించడం ద్వారా ప్రాణ నష్టం నుండి రక్షణ పొందవచ్చని వివరించారు. అదేవిధంగా సీట్ బెల్ట్ కూడా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. చట్టానికి ఎవరు అతీతులు కారని, ట్రాఫిక్ నియమాలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువత, వాహనదారులు పాల్గొన్నారు

# తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 18( విజన్ ఆంధ్ర ) తుంగతుర్తి మండలంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యుడు తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల త్యాగాలు, దీర్ఘకాల పోరాటాల ఫలితమని, అలాంటి గొప్ప ఉద్యమాన్ని అవమానించే విధంగా మాట్లాడటం తగదని అన్నారు. తెలంగాణ సాధన కోసం విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ, ఆ ఉద్యమ గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేసే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత సభ్యుడిని పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.



అలాగే భారతీయ జనతా పార్టీ వెంటనే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## పరెడ్డిగూడెం శివారులో సాగర్ కెనాల్‌లో బ్యాటరీలు చోరీ

గరిడేపల్లి, ఏప్రిల్ 18 విజన ఆంధ్ర : గరిడేపల్లి మండలంలోని పరెడ్డిగూడెం గ్రామ శివారులో భారీ దొంగతనం జరిగింది. సాగర్ కెనాల్ పనుల్లో నిమగ్నమైన భారీ యంత్రాల బ్యాటరీలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.

ఘటన వివరాలు:

పరెడ్డిగూడెం శివారులో మెగా మరియు ఎం.వి.ఆర్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఎల్-9 సాగర్ కెనాల్ పనులు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి పనులు ముగించుకుని మిషన్లను అక్కడే నిలిపి ఉంచారు. దీనిని అదునుగా భావించిన దుండగులు అర్ధరాత్రి సమయంలో 70 ట్రాక్ మిషన్ మరియు 110 ట్రాక్ మిషన్ల నుండి బ్యాటరీలను దొంగిలించారు.

హైలైట్స్

లక్ష్యం సాగర్ కెనాల్ పనుల వద్ద నిలిపి ఉంచిన భారీ యంత్రాలు.

చోరీ:70 మరియు 110 ట్రాక్ మిషన్ల బ్యాటరీలు మాయం.

ఫిర్యాదు: పోలీసులను ఆశ్రయించిన ఎం.వి.ఆర్ కన్స్ట్రక్షన్ యాజమాన్యం.

శనివారం ఉదయం పనుల కోసం వచ్చిన సిబ్బంది మిషన్లలో బ్యాటరీలు లేకపోవడాన్ని గమనించి యాజమాన్యానికి సమాచారం అందించారు.

ఈ ఘటనపై ఎం.వి.ఆర్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కెనాల్ పనులు జరుగుతున్న ప్రాంతంలో చోరీ జరగడంతో స్థానిక కాంట్రాక్టర్లలో ఆందోళన మొదలైంది.

## చెట్టుకు ఉరివేసుకుని పొనుగోడుకు చెందిన వ్యక్తి ఆత్మహత్య

గరిడేపల్లి ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం ఎక్స్ రోడ్ సమీపంలో శనివారం ఒక యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

ఘటన వివరాలు:

స్థానికుల కథనం ప్రకారం అనంతారం ఎక్స్ రోడ్ వద్ద ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతుండటాన్ని గమనించిన బాటసారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ గా గుర్తించారు.

ముఖ్యాంశాలు: మృతుడు:షేక్ హుస్సేన్ గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామం

ఘటనా స్థలం: పెన్‌పహాడ్ మండలం అనంతారం ఎక్స్ రోడ్.

పోలీసుల చర్యలు: సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దర్యాప్తు ప్రారంభం: యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. కుటుంబ సమస్యలా లేక ఇతర కారణాలా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పిల్లల్ని సురక్షితంగా గమ్యం చేర్చాలి...

### - పాఠశాల బస్ డ్రైవర్లకు అవగాహన...

### - ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్......

పాపన్నపేట ఏప్రిల్ 18, విజన్ ఆంధ్ర రోడ్డు భద్రత నియమాలు పాటించి ,పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రేవ్ అ లీవ్" కార్యక్రమం ద్వారా బస్సు డ్రైవర్లు, పాఠశాల సిబ్బందికి భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు .. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.. ఫుట్ పాత్ ప్రయాణం చేయకుండా. ఎంట్రీ డోర్ మూసిన తర్వాతే బస్సు కదిలించాలన్నారు... పిల్లలు బస్సు దిగిన తర్వాత బస్సు అటెండర్లు జాగ్రత్తగా రోడ్డు క్రాస్ చేయించాలన్నారు.. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రతి పౌరుడు బాధ్యతగా 108 సమాచారం అందించి గోల్డెన్ అవర్ లో బాధితులను హాస్పిటల్ కి చేరేలా చూడాలన్నారు.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు..ఎవరికి వాళ్లు స్వతహాగా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు.... ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ . మైనర్లు. డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, టర్నింగ్ పాయింట్ వద్ద క్రాసింగ్ లు చేయడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా.. కరస్పాండెంట్ ని టలాక్షప్ప. సుమన్..తో పాటు . బస్సు డ్రైవర్లు.. బస్ హెల్పర్స్... పాఠశాల.. పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు...





## మహనీయుల జాతర విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల,ఏప్రిల్ 18: (విజన్ ఆంధ్ర): మహనీయుల చరిత్రను భావితరాలకు చేరవేయడం మన అందరి బాధ్యత అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ఈనెల 30న నిర్వహించతల పెట్టిన మహనీయుల జాతర కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్, ప్రచార రథాన్ని శనివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహనీయుల త్యాగాలు, సేవలను గుర్తుచేసుకునే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకమని అన్నారు. యువత మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.సంఘబలం పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రచార రథం ద్వారా గ్రామ గ్రామాన మహనీయుల గొప్పతనాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జాతర కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, వైస్ చైర్మన్లు, వివిధ సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**-ఖానాపూర్, పెంబి, కడెం, దస్తూరాబాద్ మండలాల అంగన్వాడీ టీచర్లకు 178 ఫోన్లు అందించిన వెడ్మ బొజ్జు పటేల్**

**-ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలంలో 211 మొబైల్ ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే**

ఖానాపూర్, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 178 మొబైల్ ఫోన్లు పంపిణీ చేపట్టిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు. ఖానాపూర్, పెంబి, కడెం, దస్తూరాబాద్ మండలాల అంగన్వాడీ టీచర్లకు 178 మొబైల్ ఫోన్లు, అలాగే ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాలకు 211 మొబైల్ ఫోన్లు పంపిణి చేసింది. గ్రామాల్లో గర్భిణి స్త్రీలకు, బాల బాలికలకు పోష్టికరహారం అందించడంలో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు ఆదివాసీ మంత్రి సీతక్క పైన అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం అని, 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్, కేటీఆర్ ప్రభుత్వం అని, అందరూ వారిలాగే ఉంటారునుకోవడం మూర్ఖత్వం అని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు తెస్తున్నారని, అంగన్వాడీ టీచర్లు మరింత ఉత్సాహంతో సుపరిపాలన దిశగా డిజిటల్ సేవల ద్వారా అంగన్వాడీలు గ్రామాల్లో సేవలందించాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మొబైల్ ఫోన్లు అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న

పెన్ పహాడ్, ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర ) : సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మస్జీద్ – ఏ – బిలాల్ లో అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై ఖాజాలకు ,ముస్లిం పెద్దలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు వ్యతిరేకిద్దాం బాలికల హక్కులను కాపాడుదాం అని ముస్లిం మత పెద్దలతో సోమన్న ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరమని బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే ప్రోత్సహించిన వారికి, వివాహంలో పాల్గొన్న వారికి చట్టప్రకార శిక్షలు తప్పవని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఇమామ్ మౌలానా సాదత్ హుస్సేన్ కాస్మి, మత పెద్దలు షేక్ లతీఫ్, చాంద్ , షేక్ సైదులు, షేక్ గులాం,రహీమ్, అల్లి సాబ్, షేక్ సయ్యద్ , జానీ, బికం,ఖాదర్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల కేంద్రంలో పోలీసు రోడ్డు భద్రత కార్యక్రమం

విపన్గండ్ల విజన్ ఆంధ్ర ఏప్రిల్ 18: రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై నరేష్, ఎమ్మార్వో ఖాజా మైనోద్దీన్, డాక్టర్ రాజశేఖర్, ఎంఈఓ నరసింహ, సర్పంచ్ మీసాల పర్వతమ్మ ఉప సర్పంచ్ మధుగాని బాలు వార్డు మెంబర్లు సమక్షంలో రోడ్డు భద్రత కార్యక్రమంపై జాగ్రత్తగా వ్యవరించాల్సిన నియమాలపై ప్రజల చేత ప్రమాణం చేయించారు.

నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహనముల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు తెలియజేస్తానని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదలు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని ప్రమాణం చేయించారు.

తెరిచి ఉన్న బావులను పూడ్చడం/మూసివేయడం, రోడ్లపై పొదలను తొలగించడం మొదలైనవి, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎదుటి వారికి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్త డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలను



కాపాడుకోని, కుటుంబానికి భరోసాగా బాధ్యతగా ఉన్నామని గుర్తు చేసుకోవాలని ఎస్సై జి నరేష్ తెలియజేశారు.

కార్యక్రమంలో ఎస్సై గారుఎమ్మార్వో ఎంఈఓ గారు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ రోడ్డు భద్రత తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అన్నపూర్ణకాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో శివలింగ పునః ప్రతిష్ఠ వేడుకలు

యాదాద్రి ఏప్రిల్ 18 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో (శివలింగ) పునః ప్రతిష్ట. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (జంట నాగులు) ప్రతిష్ట కార్యక్రమాలు వేద పండితుల బృందంచే శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా హోమాలు. రుద్ర హోమం (శివునికి) గణపతి హోమం. చండీ హోమం.రాజ శ్యామల హోమం.సరస్వతి హోమం. వేద పండితులచే శాస్త్రోక్త విధానంలో హోమకుండం ఏర్పాటుచేసి మంత్రోచ్ఛరణతో హోమాలు నిర్వహించి. అభిషేకాలు. శివలింగానికి పాలు. పెరుగు.తేనె.నెయ్యి పంచామృతాలు నీరు. ఇతర పవిత్ర ద్రవ్యాలతో చేసే స్థానాన్ని అభిషేకం అంటారని వేద పండితులు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ఆలయ చైర్మన్ ఎల్లంకి సుదర్శన్ రెడ్డి ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ వార్డు మెంబర్లు కె జ్యోతి.ఏ గిరి.ఏ పద్మ. కే రామనర్సింహ.శ్రీను.ఎస్ అభినయ.బి సువర్ణ.స్వర్ణలత.పి అండాలు.



ఆలయ సభ్యులు కట్ట రమేష్.గాజులమల్లేష్.అంబటిఅంజయ్య. పులిపలుపుల రాములు గౌడ్.కాడిగళ్ల లింగయ్య. ఎస్ కె రసూల్.ఆరూరు రమేష్.గుండు నరసింహ.సాయిరెడ్డి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల,ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు గౌరవప్రదమైన పెళ్లి జరగేందుకు ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పెద్ద తోడ్పాటుగా నిలుస్తున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ. 22,00,352 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల జీవితాల్లో సంతోషాన్ని నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ పారదర్శకంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. సమాజంలో సమానత్వం సాధనకు ఇటువంటి పథకాలు దోహదపడతాయని వెల్లడించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపాల్ ఛైర్పర్సన్ సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్ లు శైలజఆగిరెడ్డి, తాళ్లపల్లి నర్సిములు, మద్దెల శ్రీనివాస్, కౌకుంట్ల, రేగడి ఘనపూర్, కమ్మెట, ముడిమ్యాల్ సర్పంచులు మల్లారెడ్డి, రాంరెడ్డి, ముంద్రిక పద్మమ్మ, శ్రీనివాస్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, శంకర్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాండు యాదవ్, టేకులపల్లి శ్రీనివాస్, యాదవ్ అజీజ్ (లియాఖత్), గండు రవీందర్, శశిధర్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల్లో ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం ఆహారం అందించాలి

దౌల్తాబాద్,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని గొడుగుపల్లి మొదటి,రెండవ అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ లెవెల్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రెండు కేంద్రాలకు చెందిన కమిటీ సభ్యులు హాజరయ్యారు. కమిటీ చైర్పర్సన్ సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ నిర్దేశిత మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి పిల్లలకు అందించాలన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద ప్రతిరోజూ పోషకాహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారంలో ప్రతి రోజు అందించాల్సిన మెనూను వివరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజా,ఉప సర్పంచ్ దుర్గని దీపిక, అంగన్వాడి టీచర్లు రేఖ,నాగరాణి తదితరులున్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం




మందమర్రి,రామకృష్ణపూర్,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) మండల కేంద్రం రామకృష్ణపూర్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన 22 మంది కౌన్సిలర్లను శనివారం ఘనంగా సన్మానించారు.స్థానిక రజక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొదటగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యా రాణి-రాజా రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం రజక సంఘం సభ్యులు కౌన్సిలర్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ పుర అభివృద్ధికి అన్నీ విధాల కృషి చేస్తామని అన్నారు.

## ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో PACS ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఖానాపూర్, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర): ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో PACS ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు క్వింటాల్‌కు రూ. 2400/- మద్దతు ధర కల్పించబడుతున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయమైన ధర అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ కొనుగోలు కేంద్రం కీలకంగా ఉపయోగపడనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా విక్రయించి లాభపడాలని సూచించారు.

# జనాభా గణనతోనే దేశాభివృద్ధి

దుండిగల్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర): భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 'జనాభా గణన (సెన్సస్) - 2027' నిర్వహణకు సంబంధించి దుండిగల్ సర్కిల్ యంత్రాంగం సన్నద్ధమైంది. శనివారం దుండిగల్ సర్కిల్ మీటింగ్ హాల్, బహదూర్‌పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికలుగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ప్రారంభించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.



**మూడు రోజుల పాటు సమగ్ర శిక్షణ:**

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సెక్షన్‌కు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జనాభా వివరాల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సాంకేతికతను ఉపయోగిస్తూ ఖచ్చితమైన గణాంకాలు ఎలా సేకరించాలో సిబ్బందికి వివరించారు.

**మే 11 నుండి ఇంటింటి గణన:**

జనాభా గణన మొదటి విడత కార్యక్రమం మే 11వ తేదీన ప్రారంభమై, జూన్ 9వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఈ మొదటి విడతలో భాగంగా ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజల నుండి మొత్తం 34 రకాల ప్రశ్నలకు సమాధానాలు సేకరిస్తారని వివరించారు. దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకమని, కావున సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఏఎంసీ బి. లక్ష్మయ్య, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లకు సహకరించి ఖచ్చితమైన వివరాలను అందజేయాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి...

### - సీపీ సాయి చైతన్య..

### ఎడపల్లి గ్రామ ప్రజలకు, డ్రైవర్స్ కు అవగాహన..



బోధన్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. శనివారం 6వ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన ఎస్సైలు, సీ.ఐ లు, ఏ.సీ.పీ లు, నిజామాబాద్ జిల్లా అదనపు డి.సి.పి (అడ్మిన్) పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళ్ పహాడ్ చౌరస్తా వద్ద ప్రజలతో డ్రైవర్లతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాలతోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరి ద్వారా రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం , ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయన్నారు. కోవిడ్ సమయంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతిచెందగా 2025 లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వలన 302 మంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో అట్టి ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హాస్పిటల్ తరలిస్తారో, అతనికి ప్రభుత్వం నుంచి ప్రోత్సహించుట కోసం సహార్వర్ పథకం కింద 25 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసే పాంప్లెంట్లు, పోస్టర్లను విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, రూరల్ సీ.ఐ.విజయబాబు, ఎడపల్లి ఎస్సై రమ, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది, ప్రజలు,ఆర్టీసీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికులపై ఎండల ప్రభావం

### -సిఐటి నాయకుల ఆందోళన

### 45--50 డిగ్రీల ఎండలు: కార్మికుల ఆరోగ్యంపై ముప్పు

గరిడేపల్లి ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర : గరిడేపల్లి మండలంలో తీవ్ర ఎండల కారణంగా జీపీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటున్నాయని సిఐటి జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 45 నుండి 50 డిగ్రీల వరకు నమోదవుతున్న నేపథ్యంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఒక పూట పనులు అమలు చేయాలి

తండాలు, గ్రామాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జీపీ కార్మికులకు ఒక పూట పనులు మాత్రమే చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

విరోచనాలు, వాంతుల ప్రమాదం

ఎండల తీవ్రత కారణంగా కార్మికులకు విరోచనాలు, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. అందువల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

మండలంలోని 6--7 గ్రామపంచాయతీలలో 4--5 నెలలుగా జీపీ కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొండ సైదులు, బొంత వెంకట్ రెడ్డి, ధరావత్ సత్య, సుధీర్ రెడ్డి, నర్సిరెడ్డి, కొత్త నరేష్, ఎం. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ

## - ప్రజలకు జాగ్రత్తల సూచనలు



నడిగూడెం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర): ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆశా వర్కర్లు సూచించారు. శరీరానికి తగినంత ద్రవాలు అందేలా ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరినీరు వంటి పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఎస్బీఐ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాంకు, పోస్టాఫీస్, పోలీస్ స్టేషన్‌లతో పాటు హమాలి కూలీలు, వెలుగు కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, ఎంఆర్వో కార్యాలయం పరిసరాల్లో పనిచేస్తున్న కూలీలకు ఆశా వర్కర్లు ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆశా వర్కర్ సునీత కోరారు.

# ఆర్యవైశ్య కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 18-04-2026: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ నగర్‌కు చెందిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కారుపాకుల వరుణ్ తేజ్ అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు గంధం ప్రసాద్, జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు, దారమోని గణేష్, బీఆర్ఎస్



పార్టీ మాజీ కౌన్సిలర్ సాదిక్, కనుక సత్యనారాయణ, షకీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గుప్తా, పోల నరేష్, ఆకారం శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై పోషణ్ పక్వాడ కార్యక్రమం

### - చిన్నారులకు అక్షరాభ్యాసం,గర్భిణీలకు శ్రీమంతం...

### - అంగన్వాడీలో ప్రత్యేక చర్యలు

కారేపల్లి,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలం వెంకట్యా తండా పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ పిల్లలు,మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సమతుల్య ఆహారం,తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల శారీరక,మానసిక అభివృద్ధికి పాలు, గుడ్లు,కూరగాయలు,పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు. పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ,ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు. సమగ్ర పోషణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు హిమబిందు,అంగన్‌వాడి టీచర్లు జర్పుల శాంతి, బానోత్ కుమారి,గుగులోత్ సుజాత,ఏఎన్ఎం విజయలక్ష్మి,ఆశా కార్యకర్త రాధా,మహిళలు జనయిత్రి,నిరోషా,రమ్య,స్వాతి,లావణ్య,అరుణ, పిల్లలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి...

## మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి..



బోధన్, ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ దగ్గర పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. అచ్చనపల్లి రోడ్ నుండి ఏఆర్ గార్డెన్ వరకు (బ్లాక్ స్పాట్) యాక్సిడెంట్ స్పాట్‌లు విజిట్ చేసి జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి విచ్చేసి రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రమాదాలను తగ్గించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు అవగాహనలో ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర పుటల్లో ద్రోహిగా మిగిలిపోతుంది

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 18 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో పార్లమెంటులో ఎన్డీయే కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టగా మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి, వీగిపోయేవిధంగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఇండి కూటమి దేశ మహిళలను కించపరిచినందకు నిరసనగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్దం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వం, వాజపేయి, నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ ,సాధికారత కోసం పాటుపడింది కానీ కాంగ్రెస్ పార్టీ, మిత్రా పక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆనాదిగా వ్యతిరేకిస్తూ, మహిళలను కించపరుస్తూ, మహిళలను ఓడగోడుతున్నారని ,కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల వారి స్వభావాన్ని, వైఖరిని అక్కసును వెళ్లబోసుకున్నారన్నారు. మహిళలు వంట ఇంట్లోనే ఉండాలి, చట్టసభల్లోకి రాకూడదని కంకణం కట్టుకుని ఉంటున్నారని, యావత్ మహిళాలోకం కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని కోరారు. గతంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వాజపేయి గారి నేతృత్వంలో 4 సార్లు పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన, కాంగ్రెస్ పార్టీ యూపీఏ కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి, మహిళాలను ఓడగోట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్రా బుద్ధిని మహిళామణులు అర్థం చేసుకుని, కాంగ్రెస్



పార్టీని కూకటివేళ్లతో పేకులించి, విసిరి వేయాలని, తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చరిత్ర పుటల్లో కాంగ్రెస్ ద్రోహిగా మిగిలిపోతుందని, మహిళలు కాంగ్రెస్ పార్టీని విశ్వసించరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బొమ్మలను కాలబెట్టిన పోలుసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. దేశ మహిళలను అవమానపరిచి, వారి అభ్యున్నతికి అడ్డుతగులుతున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత బొమ్మను దగ్దం చేసే క్రమంలో పోలుసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ,అకోజు అరుణ్ కుమార్, లకవత్ శారద, మల్లం ప్రశాంత్, గౌరవేని మణేమ్మ,నారోజు నరేష్, కవ్వ వేణు గోపాల్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్,పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, అబ్బిడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## - 49 లబ్ధిదారులకు చెక్కులు అందించిన వెడ్మ బొజ్జు

ఖానాపూర్, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49 లబ్దిదారులకు సీఎం సహాయనిది (జవీ=ఖీ) చెక్కులు పంపిణీ చేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది అని, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుటుంబాలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20,000 నుండి 60,000 రూపాయల వరకు చెక్కులను అందిస్తూ అండగా నిలుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన విజయవంతం చేయాలి...

## సబ్ కలెక్టర్ వికాస్ మహాతో..

బోధన్, ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : బోధన్ తహసీల్దార్ విఠల్, ఎంఈఓ నాగయ్యతో కలిసి సబ్ కలెక్టర్ వికాస్ మహాతో బోధన్ పట్టణంలోని వీసీ హాల్‌లో జనగణన మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ ఫీల్డ్ సిబ్బందికి జనగణన ప్రక్రియ, నియమాలు వారి బాధ్యతలపై స్పష్టమైన అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టారు. తద్వారా డేటా సేకరణను సక్రమంగా నిర్వహించవచ్చువచ్చు. శిక్షణ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ జనగణన విజయవంతంగా నిర్వహించడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు. మొత్తం 34 పాయింట్లను జాగ్రత్తగా అధ్యయనం చేయాలని సూచిస్తూ,ఏవైనా సందేహాలు ఉంటే తప్పకుండా అడగాలని ప్రోత్సహించారు. శిక్షణ సమయంలోనే సందేహాలను నివృత్తి చేసుకుంటే ఫీల్డ్‌లో పని చేసే సమయంలో పొరపాట్లు తప్పించుకోవచ్చన్నారు.

## హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి

# అనంతలోకాలకు..

పెన్ పహాడ్, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర) సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం ఎక్స్ రోడ్డు సమీపంలో శనివారం ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్‌గా పోలీసులు గుర్తించారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, షేక్ హుస్సేన్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి, పొనుగోడు స్టేజ్ వద్ద బస్సు ఎక్కాడు. అయితే, శనివారం ఉదయం అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద ఒక చెట్టుకు ఉరివేసుకొని విగతజీవిగా కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పెన్‌పహాడ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. యువకుడు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెళ్లి కావలసిన యువకుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో మృతుడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బెల్లంపల్లి 9వ వార్డులో అంగన్వాడీ పోషక వారోత్సవాలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 9వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో పోషక వారోత్సవాలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ల ఆహ్వానం మేరకు వార్డు కౌన్సిలర్ కాంపెల్లి రాజం, మాజీ కౌన్సిలర్ బానోత్ కవిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ మాతా-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎన్. రాధ, పి. సక్కుబాయి, ఎన్. స్వరూప, సహాయకురాలు చి. రేవతి పాల్గొన్నారు. అనంతరం అతిథులను అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సన్మానించారు.

## బాల్య వివాహాలపై అవగాహన



కొడిమ్యాల,ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర) : కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాలికకు, 21 ఏళ్లు నిండని బాలుడికి వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అలాంటి వివాహాలు నిర్వహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తారని చెప్పారు. సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం-2006పై వివరించారు. అలాగే 1098, 181, 1930, 14567, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు.సందర్భంగా పోషణ పక్వాడా సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా: ఇద్దరు అరెస్ట్




బెల్లంపల్లి, ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వంచముఖ హనుమాన్ విగ్రహం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన వారిని తనిఖీ చేయగా 405 గ్రాముల గంజాయి లభ్యమైంది.
పోలీసుల కథనం ప్రకారం...
కాల్టెక్స్ ప్రాంతానికి చెందిన ఎండీ. ముజ్జు (25), ఓ మైనర్‌తో కలిసి మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి గంజాయి తీసుకువస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి సుమారు రూ.20,250 విలువైన గంజాయి, రాయల్ ఎన్ఫీల్డ్ బైక్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.
ఈ వ్యవహారంలో ముజ్జు తల్లి ఎస్.కె. ఫారజానా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమె ప్రేరణతోనే గంజాయి కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది.
కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానానికి హాజరుపరచగా జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు. గంజాయి రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కె. శ్రీనివాసరావు హెచ్చరించారు.
పోలీసులకు అభినందనలు
ఈ కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, సదానందం, కానిస్టేబుళ్లు దేవేందర్, రాజేష్, రామకృష్ణ, హోంగార్డ్ హాజీలను డీసీపీ అభినందించారు.

## సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు..

# అధికారులకు ఎమ్మెల్యే సీరియస్ వార్నింగ్!

**పార్కుల అభివృద్ధితోనే నగరవాసులకు ఆరోగ్యం: వ్యాయామం, ఆహ్లాదం కోసం పార్కుల్లో అత్యాధునిక హంగులు**



నిజాంపేట్, ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర: ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను హెచ్చరించారు. శనివారం జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి, ప్రగతినగర్ ప్రాంతాల్లోని వివిధ కాలనీల్లో ఆయన పర్యటించి, క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు.
ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యం:
ఈ సందర్భంగా కాకతీయ నగర్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ ప్రాంతాల్లోని సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్క్, ఐలమ్మ పార్క్, కెప్టెన్ ఉన్ని కృష్ణన్ పార్కులను సందర్శించిన ఎమ్మెల్యే.. పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరవాసుల ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి పార్కులు ఎంతో కీలకమని, అందుకే వాటిలో అత్యాధునిక హంగులతో కూడిన వ్యాయామ పరికరాలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
అధికారులకు ఆదేశాలు:
కాలనీల్లోని ప్రధాన సమస్యలపై స్పందిస్తూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు: ఈ మేరకు మౌలిక సదుపాయాలు: కాలనీల్లోని అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.
సుందరీకరణ: పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు కాలనీలను పచ్చదనంతో నింపాలని సూచించారు. ఈ పర్యటనలో నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ సాబెర్ అలీ, సంబంధిత విభాగాల అధికారులు, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మాజీ ప్రజాప్రతినిధులు గాజుల సుజాత, నాయకులు అజయ్ చౌదరి, సాంబశివ రెడ్డి, క్రిష్ణ మంజరి, శ్రీకర్ గుప్త, ప్రదీప్, స్వామి, చంద్రయ్య, మరియు కాలనీ వాసులు వాసు, రామకృష్ణ రెడ్డి, లక్ష్మి, సబిత, పద్మ, అజయ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లారు.

# సెన్సస్ 2027 శిక్షణ కార్యక్రమం నిర్వహణ

## ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సమగ్ర మార్గదర్శనం



నడిగూడెం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న సెన్సస్ 2027 కార్యక్రమానికి సంబంధించి కీలకమైన శిక్షణ కార్యక్రమం నడిగూడెం మండలంలోని కొల్లు పాపాయి చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో తహసీల్దార్ ఎస్. సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ సత్యనారాయణ పాల్గొని సిబ్బందికి మార్గదర్శనం అందించారు. సెన్సస్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన విధానాలు, డేటా సేకరణలో పాటించాల్సిన ప్రమాణాలు, ప్రజలతో వ్యవహరించే విధానం వంటి అంశాలను వివరిస్తూ ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు.అధికారులు మాట్లాడుతూ, సెన్సస్ 2027 దేశ అభివృద్ధికి కీలకమైన గణాంకాలను అందించే ప్రక్రియ అని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం సేకరణ ద్వారా ప్రభుత్వానికి సరైన విధానాలు రూపొందించడంలో ఇది ఎంతో సహకరిస్తుందని తెలిపారు.ఈ శిక్షణలో పాల్గొన్న సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధమవుతారని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. సెన్సస్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మర్పల్లిలో జనగణన శిక్షణ ప్రారంభం

**-మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ**

**-తహసిల్దార్ పురుషోత్తం**



మర్పల్లి, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలో జనగణన (సెన్సెస్-2026) మొదటి దశ కార్యక్రమాల్లో భాగంగా ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి నీ తహసిల్దార్ పురుషోత్తం తెలిపారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ నెల , 20 మరియు 21వ తేదీలలో (మొత్తం మూడు రోజుల పాటు) ఈ శిక్షణ కొనసాగనుంద నీ. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఎన్యుమరేటర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు, గృహాల జాబితా నమోదు మరియు వివరాల సేకరణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు, క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సందేహాలను ఈ సందర్భంగా నివృత్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ ను బలోపేతం చేద్దాం

**- డీసీసీ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్**

ముధోల్ :ఏప్రిల్ 17:విజన్ ఆంధ్ర :కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేద్దామని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఉ మామహేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముథోల్లో డిసిసి అధ్యక్షులు వెడ్మా బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం కొరకు పత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల పాలనలో ప్రజా సంక్షేమం కొరకు చేసిన కృషిని వివరించాలని సూచించారు. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వం ముందుకు వెళ్తున్న అన్నారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలను అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎస్పి ఖాలీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బషీర్ అహ్మద్, శంకర్, సికిందర్, అతిక్, ఉలయత్ అలీ, జావిద్, సంజీవ్ కుమార్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు వేగవంతం చేయాలి

**- ప్రతి ఇంటిని సర్వే నిర్వహించాలి**

**- రీ సర్వే తో భూములకు శాశ్వత పరిష్కారం**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్**

నూతనకల్ ఏప్రిల్ 18 : ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు శనివారం మండల పరిధిలోని గుల్లసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యాన్ని కాంటాలు వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని వారికి సూచించారు వేసవికాలం దృశ్య ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా ఉన్నత పాఠశాలలో జన గణన 2027 శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ మొదటగా హౌస్ లిస్టింగ్ చేయవలసి ఉన్నందున ఏ ఒక్క ఇల్లును కూడా వదలకుండా సి.ఎం ఎం ఎస్ పోర్టల్ నందు మొబైల్ లో అప్లికేషన్ ద్వారా పూర్తి చేయాలని వారికి సూచించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా పెండింగ్లో ఉన్న ఫైళ్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు రీ సర్వే తో భూములకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చట్టం 19 23 ప్రకారం రి సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలను నిర్వహించినందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలికంగా అనుభవదారులుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టాలు మంజూరు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయవలెనని జిల్లా సర్వే అధికారులతో మాట్లాడి సర్వేయర్లకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన ఎల్లమ్మ 2009లో భూమిని సర్వేనెంబర్ 92లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా దస్తావేజు క్రమబద్ధీకరణ వరకు 2020లో దరఖాస్తు చేసుకున్న పట్టా కాలేదని కలెక్టర్ దృష్టికి తెలపడంతో వెంటనే ఫైల్ ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆయా గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్‌తో లింక్ అన్యాయం

**- సీట్ల పునర్విభజనపై కేంద్రంపై ఎంసీపీఐయు ఫైర్**

బెల్లంపల్లి, ఏప్రిల్ 18 విజన్ ఆంధ్ర : 131వ రాజ్యాంగ సవరణ పేరుతో సమైక్యవాదాన్ని బలహీనపరిచే విధంగా తీసుకొస్తున్న డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాలని ఎంసీపీఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం బెల్లంపల్లి పట్టణంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుతో డిలిమిటేషన్‌ను అనుసంధానం చేయడం అన్యాయమని మండిపడ్డారు.

వారు మాట్లాడుతూ --- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎవరికీ అభ్యంతరం లేదని, కానీ దానిని సెంటిమెంట్‌గా ఉపయోగించి నియోజకవర్గాల పునర్విభజనలో రాజకీయ లాభాల కోసం ప్రయత్నించడం తగదని విమర్శించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం రాజకీయ లాభాల కోసం ఈ చర్యలు చేపడుతోందని ఆరోపించారు.

పార్లమెంట్ సాక్షిగా ఎన్డీఏ ప్రభుత్వ కుట్రలను వెలుగులోకి తెచ్చామని, మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో డిలిమిటేషన్ బిల్లును తీసుకురావడం పై సరైన చర్చ జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు.

2011 జనాభా లెక్కల ఆధారంగా పార్లమెంట్ సీట్లను పెంచే ప్రయత్నం జరుగుతోందని, దీనివల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్లను పెంచాలని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న బ్యాంకుమేనేజర్‌కు సన్మానం,

జన్నారం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : బదిలీపై వెళ్తున్న సహకార బ్యాంకు మేనేజర్ ను బ్యాంకు ఆ ప్రైజర్ సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానిం చారు. జన్నారం మండలకేంద్రంలోని ఆదిలాబాద్ జిల్లా సహకార బ్యాంకు మేనేజర్ బోయిడి రాజేష్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం రోజున బ్యాంకు అప్రైజర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరా ముల గంగాధర్ ఆయనను ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనే జర్ రాజేష్ రైతులకు, వినియోగదారులకు బ్యాం కు సిబ్బందితో అందరితో కలిసి మెలిసి పని చేశా రని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణకాంత్, అనీల్, శ్రీనివాస్, సాగర్, ప్రవీణ్, రమ్యాకృష్ణ, సునీత, హరి క, గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపంతో భగభగలు

**- ఉక్క పోతతో శతమతమవుతున్న ప్రజలు,**

**- ఉదయం 11 గంటలకే నిర్మానుష్యం అవుతున్న రోడ్లు, మేడ్చల్ మల్కాజ్గిరి**

జిల్లా ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనాలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదై జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్‌తో పాటు ఖమ్మం, మెదక్, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మూడు రోజులు ఆయా జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

ఇక ఏపీలో రానున్న మూడు రోజులు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో వడగాలులు తీవ్రత జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు దాదాపు 14 జిల్లాల్లో ఎండల ప్రభావం అధికంగా ఉండనుంది. ఇప్పటి వరకు కడప జిల్లా ఒంటిమిట్టలో 45్రీజ అత్యధిక ఉష్ణోగ్రత

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

### ..సర్పంచ్ రుచిత - దిగంబర్

ముధోల్,ఏప్రిల్17 :విజన్ ఆంధ్ర : గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని సర్పంచ్ రుచిత – దిగంబర్ అన్నారు. మండలంలోని విట్టోలి గ్రామంలో పరిష్కరించడం లో భాగంగా బోరు ను వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు నీటి సమస్య తలెత్తకుండా బోరు మోటారు వేయించడం జరిగిందని తెలిపారు. ఎల్లపుడు ప్రజల కొరకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీనిచ్చారు. గ్రామంలో వేసవి కాల దృశ్య తాగునీటి ఉన్న కాలనీలో సమస్యను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాజ్ ,అనూష ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ - అలైవ్ ప్రోగ్రాం లో పాల్గొన్న సిఐ. ప్రదీప్ కుమార్, ఎస్ఐ. కే. రవి

అలంపూర్ ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఎరవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ నందు బస్ డ్రైవర్లకు, క్లీనర్లకు బాధ్యత రహితంగా మీ యొక్క డ్యూటీని సక్రమంగా నిర్వర్తించాలని అలంపూర్ సర్కిల్ సీ.ఐ.ప్రదీప్ కుమార్ తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ

ఏ ఒక్క డ్రైవర్ కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరం, అందుకుగాను భారీ మూల్యాన్ని చిన్నారుల బంగారు భవిష్యత్తును నాశనం చేసిన వారమవుతామని అన్నారు. ఖాకీ చొక్కా అంటేనే కష్టపడటానికి దిశ నిర్దేశం చేసే చొక్కా అని, మనమందరం బాధ్యత రహితంగా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అందుకుగాను సమాజానికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉండాలని తెలియజేశారు. చిన్నారుల బంగారు భవిష్యత్తును మీపై ఉంటుంది డ్రైవర్లు, క్లీనర్లు, సిబ్బంది చిన్నారులు



మీపై ఆధారపడి ఉంటుందని వారి బంగారు భవిష్యత్తును సుఖమయంగా ఉండేటట్లు మనమందరం తోడ్పాటు అందించాలని, అందుకు మీరందరూ బాధ్యతను మరవకూడదని స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్, ఇటిక్యాల ఎస్.ఐ కే రవి, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## ఎస్ టి.డాన్ బాస్కో పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు



అందోల్ ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఎస్ టి.డాన్ బాస్కో పాఠశాలలో శనివారం నాడు ఆన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఏజె స్టీఫెన్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత, చదువు యొక్క ఆవశ్యకతను మంచిగా చదువుకొని ఉన్నతరంగాలలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జిమ్స్, టీచర్లు చంద్రకళ , ప్రేమ్ లత సుజాత, పల్లవి, స్రవంతి,మమత,అరుణ, భవాని,జ్యోతి, మౌనిక, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం...

### - పినపాక ఉపసర్పంచుల సంఘం

పినపాక, ఏప్రిల్ 18,(విజెన్ఆంధ్ర ): పినపాక ఉపసర్పంచుల సంఘం ఆధ్వర్యంలో మండలానికి నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డిని, మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లుని పినపాక ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షులు దాట్ల రాజేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు సర్టిఫికెట్లు, ధ్రువీకరణ పత్రాల కొరకై గడువులోగా వారికీ సర్టిఫికెట్ లు అందేలా చర్యలు తీసుకుంటామని, అలాగే భూ సమస్యలు ఎక్కడున్నా వాటిని వెంటనే పరిష్కరించే విధంగా అడుగులు వేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలం వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వృద్ధులు, పిల్లలు, గర్భిణులు బయటకి రాకుండా పలు సూచనలు తమ ద్వారా తెలపాలన్నారు. ఎవరికైనా వడదెబ్బ తగిలిన వెంటనే మాకు తెలియచేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయడంతో పాటు నిరంతరం ప్రజల మధ్య ఉండడం వారి ద్వారా



సమస్యలు వెలుగులోకి వస్తాయని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. ముఖ్యంగా ఈ ఎండాకాలం గ్రామ పంచాయితీలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. మండల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని, మండల స్థాయి అధికారులమంతా కలిసి సమన్వయంతో పని చేసి జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. నూతన ఉపసర్పంచుల సంఘంకు ఎంపీడీవో శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు దాట్ల రాజేష్, ఉపాధ్యక్షులు అచ్చా నవీన్, ప్రధాన కార్యదర్శి కోడం రామ్మోహన్, కోశాధికారి నిట్టా శిరీష,ఆరె స్రవంతి, సహాయ కార్యదర్శి కొమరం ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆరె నవీన్, రిపోర్టర్ నిట్టా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అధికారం రావాలన్నదే మా ధ్యేయం:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 18,( విజన్ ఆంధ్ర ప్రతినిధి):

తెలంగాణలో అన్ని వర్గాలకు అధికారం దక్కాలన్నదే తన ధ్యేయమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ సాధించుకొని 12 ఏళ్లు గడిచినప్పటికీ ఇప్పటికీ కనీసం గ్రామ వార్డు పదవి కూడా పొందని కులాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి ఈ నెల 25 న ఏర్పాటు చేయబోతున్న పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ప్రకటించింది. జాగృతి కార్యాలయంలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు కవితను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నప్పటికీ సామాజిక తెలంగాణ మాత్రం తెచ్చుకోలేకపోయామన్నారు. ఉద్యమ సమయంలోనే ఈ అంశాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సార్ దగ్గర ప్రస్తావించిన విషయాన్ని కవిత గుర్తు చేసుకున్నారు. భారత్ కు స్వాతంత్రం వచ్చిన సమయంలోనూ గాంధీ, అంబేడ్కర్ ముందు కూడా ఇదే సమస్య వచ్చిందని,భారత కుల వ్యవస్థలో ఈ అంశం నిరంతరం మన ముందుంటుందని జయశంకర్ సార్ అన్నారని చెప్పారు. ముందు మనం భౌగోళిక తెలంగాణ సాధించుకొని ఆ తర్వాత సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేయాలని సూచించారన్నారు. కానీ దురదృష్టవశాత్తు తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ ఎన్నో కులాలు అధికారానికి దూరంగా ఉన్నాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు అధికారం కోసం జాగృతి నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె చెప్పారు.

అందరికీ అధికారం అనగానే కష్టాలు:

బీఆర్ఎస్ లో తాను ఎప్పుడైతే అన్ని వర్గాలకు అధికారం రావాలని కోరానో అప్పటి నుంచే తనకు కష్టాలు మొదలయ్యాయని కవిత చెప్పారు. కానీ ఆ కష్టాలు తన లక్ష్యం కోసం పనిచేసేందుకు తనలో కసి పెంచాయని చెప్పారు. ప్రతి కష్టాన్ని పాఠంగా నేర్చుకుంటూ సామాజిక తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు. ఈ నెల 25 న తాము నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని చెప్పారు. తెలంగాణ తత్వం, సామాజిక కోణం రంగరించి తమ పార్టీ ముందుకు వెళుతుందని కవిత స్పష్టం చేశారు.

కుల సంఘాల కర్త, కర్మ, క్రియ...మారోజు వీరన్న:

కులాలు బలంగా ఉన్నప్పుడే వారికి రాజకీయ అధికారం దక్కుతుందని బలంగా నమ్మిన వ్యక్తి మారోజు వీరన్న అని కవిత చెప్పారు. రాష్ట్రంలో కుల సంఘాలకు కర్త, కర్మ, క్రియ ఆయనేనని గుర్తు చేశారు. కులాల అస్తిత్వాన్ని, విప్లవ ఉద్యమాలకు జత చేసి సామాజిక న్యాయం కోసం వీరన్న కృషి చేశారని కవిత చెప్పారు. ఆయన మన ముందు పెట్టిన బాధ్యతను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తాము పార్టీ పెట్టబోయే ముందు మీరిచ్చిన ధైర్యం మామూలుది కాదన్నారు. మారోజు వీరన్న అనుచరులంటే ఎంతో నైతికత ఉన్న వారని చెప్పారు. వీరన్న అనుచరుల మద్దతుతో రాష్ట్రంలో ఇక మనల్ని ఆపే శక్తే లేదని కవిత ధీమా వ్యక్తం చేశారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేసుకుందామని పిలుపునిచ్చారు. మీరిచ్చిన ధైర్యంతో సర్వోదయ తెలంగాణ కోసం ముందుకు కదులుతానని అన్నారు.

మాజీ మావోయిస్టుల కోసం పోరాడుతాం:

తెలంగాణ ఉద్యమంలో మాజీ మావోయిస్టులు లక్ష మంది వరకు పాల్గొన్నారని కవిత గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో వారంతా బీఆర్ఎస్ లో చేరి ఆ పార్టీ బలంగా మారేందుకు చోదక శక్తి అయ్యారన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారెవరికీ కూడా మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులు, తెలంగాణ అమరవీరుల కోసం ఏ విధంగా భూపోరాటం చేస్తున్నామో,మాజీ మావోయిస్టుల కోసం కూడా అదే విధంగా పోరాడుతామని కవిత హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఘోర మోసం:

ప్రభుత్వ ఉద్యోగులను కాంగ్రెస్ దారుణంగా వంచిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని నమ్మబలికి,ఇప్పుడు ఆ ఊసే ఎత్తటం లేదని మండిపడ్డారు. ఎన్నికల హామీలైన సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణను గాలికి వదిలేసి కాంగ్రెస్ తన నైజాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. ఉద్యోగుల హెల్త్ స్కీం కేవలం కాగితాలకే పరిమితం చేశారని,రిటైర్మెంట్ బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇది ఉద్యోగ లోకాన్ని ఘోరంగా మోసం చేయటమేనని కవిత అన్నారు. కనీసం వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వటం లేదన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ఐదు డీఏలను పెండింగ్ లో పెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఇవ్వాళ మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు చేపట్టిన నిరసనకు జాగృతి తరఫున మద్దతు ప్రకటించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

## టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే



కడప, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) కడప నగరానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బాలిశెట్టి హరిప్రసాద్ తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా కమలాపురం శాసనసభ్యులు పు చైతన్య రెడ్డి శనివారం ఉదయం హరిప్రసాద్ కార్యాలయంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ సోదరుడు హరి ప్రసాద్ ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కి సేవ చేస్తూ పార్టీకి విధేయుడుగా ఉంటూ ఎంతో కష్టపడ్డాడని ఆయన విధేయతకు పార్టీ పట్ల నమ్మకానికి నేడు తగిన గుర్తింపు దక్కడం చాలా సంతోషమన్నారు అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు

## భూ మోసంను ఛేదించిన మావాల పోలీస్ --- నలుగురు అరెస్ట్

**- నకిలీ పత్రాలతో ప్లాట్ విక్రయం...**

**- ప్రజలను మోసం చేసిన గ్యాంగ్ పై కేసు నమోదు**

**- మావల ఇన్స్పెక్టర్ కర్ర స్వామి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో భూ మోసం మరియు నకిలీ పత్రాల తయారీకి పాల్పడుతున్న గ్యాంగ్ పాల్పడుతున్న మోసాలను పోలీసులు ఛేదించి నలుగురిని అరెస్ట్ చేసినట్లు మావల ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి తెలిపారు.

కేసు వివరాలలోకి వెళితే... ఆదిలాబాద్ జిల్లా బోథ్ జామా మసీదు ఇమామ్ జంశేడ్ మరియు ఎం.డి. తాఖియుద్దీన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు వెలుగులోకి వచ్చింది. బాధితులు జూలై 2024లో ఆదిలాబాద్ లోని కేఆర్‌కే కాలనీ (డోర్ నెం. 17-261)లో ఒక ప్లాట్‌ను రూ. 4,95,000/-కు కొనుగోలు చేశారు. నిందితులు నకిలీ పత్రాలను చూపించి బాధితుల ను నమ్మించారు. తహసీల్దార్ కార్యాలయం నుండి జారీ చేసినట్లుగా చూపిన పట్టు పత్రం, మావాల గ్రామపంచాయతీకి సంబంధించిన నకిలీ పన్ను రసీదులు, ఆదిలాబాద్ మున్సిపాలిటీకి చెందిన అంచనా రికార్డులను సృష్టించి మోసానికి పాల్పడ్డారు. బాధితులు ఆ ప్లాట్‌ను తిరిగి విక్రయించే ప్రయత్నంలో అసలు యజమాని అభ్యంతరం వ్యక్తం చేయడంతో మోసం బయటపడింది. మావాల తహసీల్దార్ అందించిన విచారణలో పత్రాలు పూర్తిగా నకిలీవని నిర్ధారించారు.

ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్ నందు క్రైం నెం. 257/2026 కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి 17-04-2026న నలుగురిని అరెస్ట్ చేశారు.



అరెస్ట్ అయిన నిందితుల వివరాలు

షేక్ ముష్కానా (ఏ1) -- ప్లాట్ యజమానిగా నటించింది

షేక్ ముజాహిద్ (ఏ2) -- హోం గార్డ్.

షేక్ అతీక్ ఏ అత్తు (ఏ4) -- బాధితులను గుర్తించి విక్రయాన్ని సమన్వయం చేశాడు ఎస్కే ఫిరోజ్ (ఏ5) -- నకిలీ పన్ను రసీదులు తయారు చేశాడు,

ఇంకా ఇద్దరు నిందితులు వసీం అహ్మద్ (ఏ3), షేక్ ముజమ్మిల్ (ఏ6) పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు.

నిందితులపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4), 336(3), 338, 340(2) ఆర్/ డబ్ల్యు 3(5) కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

మావాల ఇన్‌స్పెక్టర్ కర్ర స్వామి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "భూమి కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా తహసీల్దార్ లేదా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో పత్రాలను ధృవీకరించుకోవాలి. మధ్యవర్తులు ఇచ్చే పత్రాలపై మాత్రమే ఆధారపడకండి" అని తెలిపారు.

## ఫోర్జరీ పత్రాలతో ఆస్తి వ్రాయించుకున్న ఇద్దరు నిందితులు అరెస్ట్



బద్వేలు, ఏప్రిల్ 14: (విజన్ ఆంధ్ర)బద్వేలు పట్టణంలోని సత్య టౌన్షిప్ లోని ఒక ఫ్లాట్ కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమణకు పాల్పడిన కేసులో ఇద్దరు ప్రధాన నిందితులను బద్వేలు అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు నిందితులు బొగ్గవరపు ఓబులేసు, పగిడి బాలరాజు లు చెరుకూరి శ్రీహరి విదేశాల్లో ఉండటాన్ని ఆసరాగా చేసుకుని అతని కుటుంబముతో సన్నిహితంగా ఉంటూ, వారితో ఉన్న పరిచయాన్ని ఉపయోగించుకొని తిరుపతిలో నివాసం ఉంటున్న శ్రీహరి అక్క నుండి సత్య టౌన్షిప్ లోని ఫ్లాట్ నెంబర్ 422 కు సంబంధించిన పత్రాలను దొంగిలించారని అర్బన్ ఎస్ఐ టి.వి.ఎన్ చిరంజీవి తెలియజేశారు. ఈ నేపథ్యంలో శ్రీహరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ముద్దాయిలను అరెస్టు చేసి బద్వేల్ కోర్టులో హాజరపరచగా ముద్దాయిలకు మెజిస్ట్రేట్ జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగిందని తెలియజేశారు

## తుంగతుర్తి మైనారిటీ గురుకులంలో ఉద్రిక్తత

**- హెడ్ కుక్‌ను అవమానించి ఎండలో నిలబెట్టిన ఘటన...**

**- అస్వస్థతతో ఆసుపత్రికి తరలింపు**

తుంగతుర్తి ఏప్రిల్ 18( విజన్ ఆంధ్ర ) : తుంగతుర్తి మండలంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలో హెడ్ కుక్‌గా పనిచేస్తున్న షేక్ మదర్ బి (భర్త: యాకుబ్ అలి)ను ప్రిన్సిపాల్ అనుచితంగా ప్రవర్తిస్తూ చెప్పుకోలేని భాషలో దూషించి, స్కూల్ నుండి పంపించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మరుసటి రోజు అయిన ఈరోజు (18-04-2026) తిరిగి విధులకు హాజరుకావడానికి వచ్చిన మదర్ బిని స్కూల్‌లోకి అనుమతించకుండా ఎండలో సుమారు కొన్ని గంటల పాటు నిలబెట్టినట్లు తెలిపారు. తీవ్ర వేడి కారణంగా ఆమెకు అస్వస్థత కలిగి కళ్లుతిరిగి పడిపోవడంతో సహచరులు వెంటనే తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై హెడ్ కుక్ మదర్ బి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఆర్. వెంకట్రాం రెడ్డిని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు.

కొద్ది రోజుల క్రితం మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఆర్. వెంకట్రాం రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఆర్. పుష్ప వేణి గారు మరణించగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీమతి పుష్ప వేణి గారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.




# ఆరాధనోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

## బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) బ్రహ్మంగారిమఠంలో ఈనెల 23 నుండి ప్రారంభమై ఈనెల 28వ తేదీ వరకు జరుగు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహోత్సవంలో భాగంగా ఆరాధన మహోత్సవాలను తిలకించేందుకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందే వేసవి కావడంతో ఎండలు విపరీతంగా ఉన్నందున యాత్రికులకు అడుగడుగునా త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రోడ్ల వెంట ట్యాంకర్లతో నీళు చల్లిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ బస్ స్టాప్ ల వద్ద తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని,సూచించారు. దీనిపై వెంటనే స్పందించిన ఆర్డీవో చంద్రమోహన్ తాత్కాలికంగా ఏర్పాటు చేయు బస్టాప్ ల వద్ద బస్సులు నిలుపు ప్రదేశంలోని,మల్లేపల్లి,వనిపెంట,బద్వేల్ రోడ్డు నందు నిలుపు ప్రదేశాలలో యాత్రికుల సౌకర్యార్థం ఈ తాత్కాలిక లెట్రిన్లు ఏర్పాటు చేయాలని ఆయన మఠం మేనేజర్ ను ఆదేశించారు. అలాగే యాత్రికులు స్నానాలు చేయడానికి తెలుగుగంగ ప్రాజెక్టుకు వెళతారని, అక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని,తెలుగు గంగ కట్ట కింద ఉన్న తొట్లల్లో నీటిని నింపి యాత్రికులు స్నానాలు చేయుటకు ఏర్పాటు చేయాలనిసూచించారు. అలాగే మఠం వచ్చే భక్తాదులకు వడదెబ్బ తగలకుండా అదేవిధంగా అనా ఆరోగ్యం సంభవించినప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్యశాఖ వారికి సూచించారు. వైద్య సిబ్బంది మూడు ప్లేస్ లలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి యాత్రికులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వివిధ కులాల అన్నదాన సత్రాల వారికి సరుకులు తెచ్చుకొనుటకు వారి వాహనాలకు పాసులు ఏర్పాటు చేయాలని ఆయన స్థానిక మఠం ఎస్ఐకి సూచించారు. అనంతరం ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా నలుగురు సిఐలు,పదిమంది ఎస్ఐలు,300 మంది సిబ్బంది నీ పై అధికారులు ఏర్పాటు చేస్తారని వీరికి పర్యవేక్షణ గా మైదుకూరు డిఎస్పి ఉంటారనితెలియజేశారు. అలాగే గుడిలోకి పోవు మార్గము నందు యాత్రికులు తోపులాటలు జరగకుండా గట్టి భారీ క్యాడ్లు ఏర్పాటు చేయాలని మఠం మేనేజర్ కు ఆదేశించారు. అలాగే బ్రహ్మోత్సవాలలో మద్యం బెల్ట్ షాపులు లేకుండా ఎక్సైజ్ శాఖ వారు గట్టి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో,ఆదేశించారు. వాతావరణ ప్రభావం వల్ల వర్షం వచ్చినట్లయితే యాత్రికులు ఇబ్బందులు పడకుండా స్థానిక గోవిందమ్మ బాలికల పాఠశాల యందు అలాగే పాత గురుకుల పాఠశాల యందు యాత్రికులకు వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రారెడ్డి మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



కొడిమ్యాల,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర )కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు ఉండని అబ్బాయికి వివాహం చేయడం చట్టప్రకారం నేరమని , వివాహం చేసినవారికి చట్ట ప్రకారం రెండు సంవత్సరాల జరిగిన శిక్షణ లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని సూపర్వైజర్ సుధారాణి గారు వివరించడం జరిగింది. సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల వారి భవిష్యత్తులో జరిగే నష్టాల గురించి, బాల్య వివాహాల చట్టం -2006 గురించి, ఒకసారి చట్టం -2012 టోల్ ఫ్రీ నెంబర్స్ 1098,181,1930 ,14567 , 100 వారికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,
ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్స్, మహిళ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు , అంగన్వాడి టీచర్స్ , ఆశ వర్కర్ సూపర్వైజర్స్ పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ సరఫరా దుకాణాలను పరిశీలించిన తహసిల్దార్ ప్రభుదాస్..

పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట పట్టణంలోని ప్రభుత్వ సరఫరా దుకాణాలను తహసిల్దార్ ప్రభుదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్ నెంబరు 5 , షాప్ నెంబర్ 2లను పరిశీలించి, అక్కడి సరుకు నిల్వలు, పంపిణీ విధానం, రికార్డుల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సరుకులను సమయానికి అందించాలని ఆయన డీలర్లకు సూచించారు. ముఖ్యంగా మూడు నెలల కోటాను ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సరుకులు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కొంతమంది లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మార్వో, వారికి ఎదురవుతున్న సమస్యలను



తెలుసుకున్నారు. సరఫరా వ్యవస్థలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా నడవాలంటే డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు..

## బాల్య వివాహం ఎవరు ప్రోత్సహించవద్దు ...

### -జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) : బాల్య వివాహం ఎవరు ప్రోత్సహించవద్దని అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కానీ జరగకుండా ఉండడానికి అందరూ ప్రయత్నం చేయాలని ఆదిలాబాద్ జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ అక్షయ తృతీయలో అప్రమత్తంగా ఉండాలి ష్యూర్ ఎన్జీవో, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో శనివారం బాల్ రక్షక్ భవన్ లో పూజారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ష్యూర్ ఎన్జీవో ముద్రించిన బాల్య వివాహాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీపీవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... మంచి ముహూర్తాలు ఉన్నాయని వయసు చూడకుండానే పెళ్లి చేయడానికి ప్రయత్నం చేస్తా ఉంటారన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాల్యవివాహాలు నిర్వహించొద్దని పూజారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అర్చకులు చెప్పే ప్రతి ఒక్కరూ వింటారని ఈ విషయాన్ని దృష్టి ఉంచుకొని వయసు నిర్ధారణ చూసుకున్న తర్వాతే పెళ్లిళ్లు చేయాలన్నారు. ఆధార్ కార్డు వయసు ప్రామాణికం కాదని విద్య ధ్రువీకరణ పత్రాలు పరిశీలించాలన్నారు. తక్కువ వయసులో పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్య సమస్యలతో పాటు, మానసిక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ధూప దీప నైవేద్యా సంఘం జిల్లా అధ్యక్షుడు కలవరపు లింగయ్య మాట్లాడుతూ.. బాల్ వివాహ ముక్త్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు నిరోధించడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ సిపివో (చైల్డ్ మ్యారేజ్ నోడల్ ఆఫీసర్) రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, పివోఐసి ఎన్. స్వామి, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్ కుమార్, అర్చక సంఘం ప్రచార కార్యదర్శి గజానంద్, కోశాధికారి నాగభూషణ్, చైల్డ్ హెల్ప్ లైన్, డిసిపియు, ష్యూర్ ఎన్జీవో సిబ్బంది తదితరులున్నారు

## గోదావరి లో దూకి యువకుడి మృతి

ముధోల్ :ఏప్రిల్ 17:విజన్ ఆంధ్ర. ముధోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన గట్టు పల్లి రంజిత్ (35) అనే యువకుడు గోదావరి నదిలో దూకి మృతి చెందాడు.కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 15వ తేదీన ఇంటి నుండి బయలుదేరాడు.దీంతో రెండు రోజులైన ఇంటి కి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులు, మిత్రుల ను అడిగారు.శనివారం గోదావరి నదిలో శవమై తేలాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## జనగణన 2027కు సన్నాహాలు..

### - ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం.. -తహసిల్దార్ ప్రభుదాస్

పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర : జిల్లాలో జనగణన 2027 నిర్వహణకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మొత్తం 88 మంది పాల్గొంటుండగా, వీరిని రెండు బ్యాచ్లుగా విభజించారు. ప్రతి బ్యాచ్లో 44 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో హెచ్ఎల్బీ (నశీబంవశ్రీఅఆఅన్ర దీశ్రీశిచి) మ్యాపింగ్ ఎలా చేయాలి, సర్వే ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. అలాగే 33 కాలములతో ఉన్న ఫార్మాట్ను సరైన విధంగా ఎలా నింపాలి అనే విషయాలను వివరంగా బోధిస్తున్నారు.శిక్షణ సమయంలో పాల్గొనేవారికి ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని కూడా అధికారులు కల్పిస్తున్నారు. పాల్గొనేవారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసి, ఆరు రోజులపాటు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆర్డీవో తదితర ఉన్నతాధికారులు పరిశీలించే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

### నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ మరియు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో...

## ప్రిమియర్ లీగ్ ర్యాలీ నిర్వహణ : పోలీస్ కమిషనర్

నిజామాబాద్ ఏప్రిల్18:( విజన్ ఆంధ్ర) నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ మరియు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ ర్యాలీ ఉదయం ఖిల్లా గ్రౌండ్ నుండి పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించడం జరిగింది.ఇట్టి లీగ్ ర్యాలీ కార్యక్రమానికి గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్. హాజరై జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణమని , నిజామాబాద్ జిల్లా నుండి ఎంతోమంది క్రీడాకారులని దేశానికి అందించినటువంటి ఘనత జిల్లాకు ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం అని , ఈ ప్రీమియర్ లీగ్ లో క్రికెట్, వాలీబాల్ , కబడ్డీ , బాస్కెట్ బాల్, యోగా మొదలగునటువంటి క్రీడలు నిర్వహిస్తున్నారని , ఇందులో అన్ని మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు ఈ క్రీడలలో గెలుపొందినటువంటి వారికి ప్రైజ్ మనీ కూడా డిక్లేర్ చేయడం జరిగిందని అన్నారు. యువతను సన్మార్గంలో నడిపించాలని ఉద్దేశంతో యువతను ప్రోత్సహించే విధముగా ఈ యొక్క సమ్మర్ క్యాంపు



నిర్వహిస్తున్నరని , కోవిడ్ సమయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది చనిపోయారని , రోడ్డు ప్రమాదాల వలన నిజామాబాద్ జిల్లాలో 2025 సంవత్సరంలో 300 మంది మరణించారని ప్రధానముగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని పాటించకపోవడం వలన ఈ యొక్క ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గమనించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వారు క్షేమంగా తమ గమ్యానికి చేరుకుంటున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు యువత డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు ప్రతి ఒక్కరితో సే నో టు డ్రగ్స్ , సే ఎస్ టూ స్పోర్ట్స్ అనే నినాదం చేయించడం జరిగింది. యువత మీదనే దేశ భవిష్యత్తు ఆధారాలు ఉంటుందని యువత సన్మార్గంలో నడిచినప్పుడే అది సాధ్యమవుతుందని అందుకే ఈ యొక్క సమ్మర్ క్యాంపు ద్వారా ఈ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశామని తెలియజేశారు.అనంతరం కాగడా తో క్రీడా ర్యాలీని ప్రారంభించి, ఇట్టి క్రీడా ర్యాలీ పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి కోర్టు చౌరస్తా , మున్సిపల్ కార్యాలయం , ఎన్టీఆర్ చౌరస్తా, పోలీస్ కార్యాలయం , విజయ్ థియేటర్ , రైల్వే కమాన్ , అయ్యప్ప దేవాలయం , మీ-సేవ , పాలిటెక్నిక్ గ్రౌండ్ వరకు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మరియు చీఫ చైర్మన్ సాయి చైతన్య , ఐజా బస్వా రెడ్డి , జనరల్ సెక్రెటరీ కవిత రెడ్డి , స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ రజనీకాంత్ , ట్రెజరర్ సంతోష్ మరియు వివిధ విభాగాల్లో జాయింట్ సెక్రెటరీలు శిరీష్ , పితాని , శివప్రసాద్ , గణేష్ గుప్తా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ , నిజామాబాద్ యువత, క్రీడాకారులు మరియు విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

## వాహనదారులు టైగర్ రిజర్వ్ పరిధిలో 30 కి.మీ వేగ పరిమితిని దాటకూడదు

జన్నారం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : వాహనదా రులు అటవీ మార్గం గుండా ప్రయానం చేసేటప్పు డు వాహనాన్ని 30 కి.మీ గరిష్ట వేగ పరిమితిని దా టకూడదని శనివారంరోజున జన్నారం అటవీ డివి జన్ అధికారి రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ టైగర్ రిజర్వ్ నిబంధన ల ప్రకారం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని అటవీ మార్గం గుండా ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదా రుడు తన వాహనాన్ని 30 కి.మీ గరిష్ట వేగ పరిమి తిని మించకుండా ప్రయాణించాలని తెలిపారు. వే గ నియంత్రణ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రజలు, వన్యప్రాణులు, పశువులు గాయాల బారిన పడటంతో పాటు కొన్ని సందర్భాలలో అవి ప్రాణాలు కోల్పోతున్నాయని అన్నారు. వన్యప్రాణు లు రోడ్డు దాటే ప్రాంతాలలో ప్రమాద సంభావ్యత ఉన్న ప్రాంతాలలో వేగ నియంత్రణ కొరకై బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని డివిజన్ పరిధిలోని అటవీ మార్గం ద్వారా ప్రయాణించే అన్ని రకాల వా హనాలు / వాహనదారులు (30) కి.మీ. గరిష్ట వేగ పరిమితిని మించకుండా ప్రయాణించ వలసినదిగా ఆయన కోరారు.

## చిన్నపిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి..

### - సర్పంచ్ "కట్టంగూరి సురేందర్ రెడ్డి"




శాలిగౌరారం, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర) : చిన్నపిల్లలను అంగన్వాడీలో చేర్పించి వారి సమగ్ర అభివృద్ధి కి పాటుపడాలని తక్కెళ్ళ పహాడ్ సర్పంచ్ కట్టంగూరు సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు అసెస్మెంట్ జరిపించి గ్రేడ్ కార్డులు అందించడం జరిగింది. అదేవిధంగా ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరిపించమని టీచర్ ఏ ఉమామహేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర రావు, ప్రథమ్ ఎడ్యుకేషన్ ప్రతినిధి సిహెచ్ అరుణశ్రీ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డీఎఫ్ఓ ఆదేశాలపై "అటవీ చట్టాలపై" ప్రజలకు అవగాహన

### -పక్షులను, జంతువును హింసించడం నేరం

శాలిగౌరారం, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) : నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ఓ) పెట్ల రాజశేఖర్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఎరకల శ్రీనివాస్ ఆదేశాల మేరకు నకిరేకల్ సెక్షన్ లోని తాటికల్ బైపాస్, శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూరు, మాదారం గ్రామాలలో శుక్రవారం ఈరోజు అటవీ చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..అడవి చట్టం ప్రకారం పక్షులను, జంతువులను హింసించడం నేరమని తెలిపారు. ఎవరైనా అటవీ జీవులను పట్టినచో చట్టరీత్య నేరంగా పరిగణించి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రేంజ్ ఆఫీసర్ గౌతం, నల్గొండ రేంజ్ ఆఫీసర్ వీరేంద్రబాబు, మునుగోడు రేంజ్ ఆఫీసర్ ఆఫీజ్ ఖాన్, నల్గొండ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవీందర్, నకిరేకల్ సెక్షన్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, చిట్యాల శిక్షణ ఆఫీ సర్ మల్లేష్, మునుగోడు శిక్షణ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు, నల్గొండ డివిజన్ అటవీ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.





# బిజెపి ఎంపి దిష్టిబొమ్మ దహనం

### - క్యాతనపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన



మందమర్రి,రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యకు వ్యతిరేకంగా మండల కేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో అమ్మ గార్డెన్ స్టేజీ దగ్గర తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పెన్నింటి రఘునాథరెడ్డి పాల్గొని బిజెపి ఎంపి తీరుపై మండిపడ్డారు. తెలంగాణ ఉ ద్యమం,పోరాటాల గురించి కనీస అవగాహన లేని తేజస్వి సూర్య రాష్ట్రాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఎందరోఅమరవీరుల బలిదానాలు, విద్యార్థులు, కళాకారులు, రాజకీయ నాయకుల సుదీర్ఘ పోరాటం వల్ల సిద్ధించిందని, ఎవరో ఒకరు ఇస్తే వచ్చింది కాదని అన్నారు. మైక్ ఉంది కదా అని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని,ఇకపై తెలంగాణ గురించి అనుచితంగా మాట్లాడితే ఢిల్లీలో కూడా అడ్డుకుంటాంమని హెచ్చరించారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండించకపోగా, అతని వెనుక వంత పాడటం సిగ్గుచేటని విమర్శించారు. ?ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ జంగం కళ, జిల్లా కార్యదర్శి గోపతి బానేష్ కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మెట్ట సుధాకర్,సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### - మర్పల్లి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన



మర్పల్లి, ఏప్రిల్ 18:ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచ తప్పకుండా పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. అంజిలయ్య మాట్లాడుతూ.. రహదారి నియమాలను పాటించడం పౌరుల బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు సైతం మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురి చేయవద్దని హెచ్చరించారు. అనంతరం పాఠశాల సమీపంలో 'స్కూల్ జోన్' బోర్డును ఏర్పాటు చేసి, ప్లకార్డులు, బ్యానర్ల ద్వారా ట్రాఫిక్ స్లోగన్లతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ పురుషోత్తం, , ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ అబ్దుల్ రవూఫ్, మండల విద్యాధికారి అశోక్, డిప్యూటీ తహసీల్దార్ పరశురాములు మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, హెల్మెట్ ధరించకపోవడం వంటి పొరపాట్ల వల్ల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, నినాదాలతో ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కొనడం మానేశారు

### బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వా వేణుగోపాల్ రెడ్డి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 18 : ఐకేపీ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించారు. కొనడం మరిచారని బీజేపీ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణు గోపాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను మునిసిపల్ మరియు మార్కెట్ పాలకవర్గాలు మోసం చేశాయన్నారు. ఇప్పటివరకు మిల్లర్లకు కొనేందుకు అలాట్మెంట్ పర్మిషన్ రాలేదు కానీ ఎందుకు ప్రారంభించారో,చెప్పవలసిన అవసరం ఉందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదేనా రైతు రాజ్యం అంటే రైతులను మభ్యపెట్టి మోసం చేయడమేన అని ప్రశ్నించారు. ఇంకా మిల్లర్లకు మరియు జిల్లా అధికారులకు చర్చలు కొనసాగుతున్నాయన్నారు. గత వానాకాలం సంబంధించిన వడ్లు ఇప్పటివరకు మిల్లింగ్ చేయలేదు దానికి సంబంధించిన కిరాయి గాని ప్రభుత్వ సంబంధించిన డబ్బులు వచ్చిన తర్వాతనే కొంటాము అని మిల్లర్లు అంటున్నారని తెలిపారు. మార్కెట్ కానీ ఐకెపి సెంటర్లు ధాన్యం రాశులతో నిండి ఉన్నాయన్నారు. ప్రభుత్వ అనుమతులు రాకున్నా వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన వారిపై చర్యలు తీసుకోవాలని మరియు రైతాంగానికి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి మిల్లర్లతో కొనుగోలు చేసే విధంగా రైతుల యొక్క ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బికేఎస్ డిమాండ్ చేశారు. లేకుంటే సోమవారం రోజున రైతులందరికీ పెద్ద ఎత్తున భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఆధ్వర్యంలో మార్కెట్ యాడ్ ముందు మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అభివృద్ధిపై పువ్వాడ అర్ధరహిత వ్యాఖ్యలు



కారేపల్లి, ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర): అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తుంటే విమర్శలు చేయడం సమంజసం కాదని,అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారనీ వైరా ఎమ్మెల్యే అన్నారు.ఈ మేరకు మండల కేంద్రమైన కారేపల్లి క్రాస్ రోడ్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతోందని ఎమ్మెల్యే ఘాటుగా వ్యాఖ్యానించారు.గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.అధికారం కోల్పోయి అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని,200 కోట్ల రూపాయలతో వైరాకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించామని,42 కోట్ల రూపాయలు వ్యయం వెచ్చించి గోదావరి నీళ్లను సాగర్ కు మళ్ళించి రైతులకు నీటిని అందజేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిసి,బిటి రోడ్లు,వైరా

**- అభివృద్ధి కాంగ్రెస్‌తోనే: ఎమ్మెల్యే**

**- గత పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శ**

మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులతో పాటు మరెన్నో పనులు జరుగుతా ఉంటే అభివృద్ధి శూన్యమని పొవ్వాడ అజయ్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు.నియోజకవర్గ కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్యం,రహదారులు,తాగునీరు,పారిశుద్ధ్యం,విద్య వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గానికి గణనీయమైన అభివృద్ధి జరగలేదని,ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమణి,కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేస్తున్నాం అని వ్యాఖ్యానించారు.ఇంకా కొందరు గుత్తేదారులతో కుమ్మక్కై అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.పనుల నాణ్యత,పారదర్శకతపై ఎటువంటి రాజీ ఉండదని,ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాజకీయ విమర్శలు సహజమే అయినప్పటికీ,అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## రోడ్డు నిధులు కాజేసే ప్రయత్నంపై.. పిఆర్ ఏఈకి ఫిర్యాదు



శాలిగౌరారం, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) : మండలంలోని అంబారిపేట నుండి చిత్తలూరు లింక్ రోడ్డు (మట్టి రోడ్డు) మరమ్మత్తుల కొరకు ఉపాధి హామీ నిధుల నుండి 10 లక్షలు మంజూరయ్యాయి. సదరు గుత్తేదార్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డుపనులను చేయకుండా అరకొర పనులు చేసి నిధులను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని,నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు పనులు చేసిన సదరు గుత్తేదారుపై గ్రామ ప్రజలు పంచాయతీరాజ్ ఏఈకి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో తోట వినోద్ కుమార్, సిహెచ్ పరమేష్, ఎస్ వెంకన్న ,ఎన్ గట్టయ్య, వి శ్రీనివాస్ ,సిహెచ్ మల్లయ్య, ఎం నరసింహ, కె ఎల్లయ్య పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అనేక పథకాలు అమలు చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని పాముునూరు, చిల్పూర్ మండలంలోని రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాలలో ఐకేపి కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగిందని ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే లక్ష ఎకరాల్లో వరి, 20వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారని అన్నారు. అందుకు కారణం దేవాదుల ప్రాజెక్టు అని తెలిపారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు దాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. పాముునూరు గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్లు, ఎస్సి కమ్యూనిటీ హాల్ కు 10లక్షలు, గౌడ కమ్యూనిటీ హాల్ కు 5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. బంజరు మాటు, పఠ్రె కాలువలకు నిధులు మంజూరు చేయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తానని తెలిపారు. అలాగే పాముునూరు నుండి నమిలిగొండ రోడ్డు పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డీవో వెంకన్న, డిఆర్ డిఏ పీడీ నూరోద్దీన్, తహసీల్దార్, ఎంపిడివో, వ్యవసాయ శాఖ అధికారులు, సర్పంచులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట..ఉద్యోగుల నిరసన



శాలిగౌరారం, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక , పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈజేఏసీ) ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లోవున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని

రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానాల మేరకు దశలవారీ ఆందోళనలలో భాగంగా శుక్రవారం రోజు శాలిగౌరారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రాగి రాకేష్ కుమార్, పిఆర్టియుటీఎస్ అధ్యక్షులు పున్న శ్రీనివాస్ ,డిటిఎఫ్ అధ్యక్షులు బందెల సైదులు, కడేరు రవికుమార్ గుత్త ప్రభాకర్ రెడ్డి , పాపని వెంకటరమణ, కోక యాదగిరి, భాస్కర్ గౌడ్, సారంగి నాగయ్య, యల్. సత్యనారాయణ, అనుమాల శ్రీనివాస్, అల్లం శంకర్, నోముల భగత్,రాజేశ్వరి, లక్ష్మమ్మ ,సి. హెచ్.సత్యనారాయణ, సహదేవులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీని కలిసిన ఆర్. కృష్ణయ్య, రాములు యాదవ్

మర్పల్లి, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీని శనివారం ఢిల్లీలోని ఆయన నివాసంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, మరియు కొత్తగాడి మాణిక్ రెడ్డిలు కేంద్ర మంత్రిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నేతలు నితిన్ గడ్కారీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్రానికి సంబంధించిన రహదారుల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యల గురించి ఈ భేటీలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో నాయకులు, ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడే "బిసి జన జాగరణ జాతర"... నిమ్మల కృష్ణమూర్తి గౌడ్

శాలిగౌరారం, ఏప్రిల్ 18,( విజన్ ఆంధ్ర) : బీసీల చైతన్య కోసం "మన ఆలోచన సాధన సమితి"అధ్యక్షుడు కటికం నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గుణగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి నిర్వహించే "బిసి జన జాగరణ జాతరకు" బీసీ లందరూ పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున హాజరు కావాలని మన ఆలోచన సాధన సమితి స్టేట్ కమిటీ మెంబర్ నిమ్మల కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో దొంతూరి శంకర్ , సంకటి శంకర్, సోమలింగయ్య, మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ పంపిణీ



దౌల్తాబాద్,ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర): మండలంలోని మాచిన్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు త్రాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ బొక్కల నాగరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కూలీల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా వాటర్ క్యాన్లతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పని స్థలాల్లో కూలీలు డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. గ్రామపంచాయతీ తరపున కూలీలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తోపాటు వార్డు సభ్యులున్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయం ఈసీ సభ్యురాలిగా ఏలేటి కవిత



కొడిమ్యాల,ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర ): కొడిమ్యాల మండలం డబ్బుతిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కవిత కమలాకర్ రెడ్డి శాతవాహన విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కవిత పేర్కొన్నారు.

# పాఠశాలకు గురుదక్షిణగా టేబుల్ ఫ్యాన్ బహుకరణ



జన్నారం, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) : పాఠశాలకు గురుదక్షిణగా విద్యార్థులు టేబుల్ ఫ్యాన్ ను బహుకరించారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపరిధికి చెందిన అక్కపెల్లిగూడ లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారంరోజున 5వ తరగతి విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫేర్వెల్ పార్టీలో ఇన్ని సంవత్సరాలు విద్యార్థులకు మంచి విద్యను అందించిన పాఠశాలకు గురుదక్షిణగా విద్యార్థులు కలసి టేబుల్ ఫ్యాన్ ను అందజేశారని దాని విలువ 32 వందలు ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాన్ అందజేసిన విద్యార్థులను ఎంఇఓ విజయ్ కుమార్ తో పాటు ప్రధానోపాధ్యయులు, పాఠశాల చైర్మన్ రమాదేవి ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం కరుణ, తరాల సుదీప, వీవీలు అభినందించారు.

# కొప్పునూర్ అంగన్‌వాడీలో సందడిగా 'స్వయం పరిపాలన దినోత్సవం

చిన్నంబావి, ఏప్రిల్ 18:(విజన్ఆంధ్ర ప్రతినిధి) : వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్-2లో శనివారం 'స్వయం పరిపాలన దినోత్సవం' వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ఎల్. మన్నెమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారి నేహా టీచర్ అవతారమెత్తి అందరినీ ఆకట్టుకుంది. అచ్చం టీచర్‌లాగే చీరకట్టులో మెరిసిపోయిన నేహా, తోటి విద్యార్థులకు పాఠాలు చెబుతూ సెంటర్‌లో సందడి చేసింది. చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, విద్యాబోధన పట్ల ఆసక్తిని పెంచేందుకు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని టీచర్ మన్నెమ్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ చిన్నారులు టీచర్ల వేషధారణలో పాఠాలు చెప్పడం చూసి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



# వేగానికి బ్రేక్.. ప్రాణానికి రక్షణ!

**-ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం.. క్షేమంగా ఇళ్లకు చేరుకుందాం!**

**-జీడిమెట్ల పోలీసుల 'అరైవ్ అలైవ్'.. తత్వ పాఠశాల బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన**

**-రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ.. బస్సుల దృఢత్వాన్ని తనిఖీ చేసిన ఏసీపీ వెంకట్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం ఆరవ రోజున, జీడిమెట్ల ట్రాఫిక్ విభాగం సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) కె. వెంకట్ రెడ్డి నేతృత్వంలో గాజులరామారంలోని తత్వ అంతర్జాతీయ పాఠశాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

-నిబంధనల అతిక్రమణే అనర్థాలకు మూలం

ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలను రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా: శిరస్త్రాణం (హెల్మెట్) ప్రాధాన్యత: శిరస్త్రాణం ధరించడమే కాకుండా, దాని పట్టీని సరిగ్గా పెట్టుకోకపోతే ప్రమాద సమయంలో రక్షణ లభించదని దృశ్యరూపంలో డ్రైవర్లకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ప్రమాదకర ధోరణులు: వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం, తప్పు దోవలో వాహనాలను నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అల్పవయస్కుల డ్రైవింగ్: చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

-పాఠశాల బస్సుల తనిఖీ... డ్రైవర్ల ప్రతిజ్ఞ

పాఠశాల విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని, బస్సుల పరిస్థితి, దృఢత్వ ధృవీకరణ పత్రాలు (ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు), డ్రైవర్ల లైసెన్సులను అధికారులు స్వయంగా తనిఖీ చేశారు. బస్సు సహాయకులకు కూడా తగిన జాగ్రత్తలు సూచించారు. అనంతరం డ్రైవర్లందరితో కలిసి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. డ్రైవర్లు సైతం తమ వృత్తిలో ఎదురయ్యే సవాళ్లను పోలీసులతో పంచుకుంటూ, ఇకపై నిబంధనలను తప్పక పాటిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

-బాధ్యతాయుతమైన సమాజం కోసం..

రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే 'ప్రమాద రహిత సమాజం' సాధ్యమవుతుందని ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, పెద్ద సంఖ్యలో వాహన చోదకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. మౌలిక వసతులే లక్ష్యం!

**-నందనవనం కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**-అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు: బిఆర్ఎస్ ఎల్పి విప్ స్పష్టం**

బాచుపల్లి, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ నగరం నలుమూలలా విస్తరిస్తున్న వేళ, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి తాను ప్రాధాన్యతనిస్తూ కట్టుబడి ఉన్నామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి, నందనవనం కాలనీలో అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో శరవేగంగా జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

-కొత్త కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక:

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి అనుగుణంగా శివారు ప్రాంతాల్లో వెలుస్తున్న కొత్త కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాం అన్నారు. రానున్న రోజుల్లో నందనవనం కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం" అని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే తమ ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నారు.

-దైవ దర్శనంతో పర్యటన ప్రారంభం:

అంతకుముందు, ఎమ్మెల్యే వివేకానంద్ కాలనీలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి (మరకత), అభయాంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, సుజాత, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సతీష్ పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు మోహన్, సురేష్, రాజశేఖర్, మహేష్, కిషోర్, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తమ సమస్యలను విన్నవించారు.

# చట్టసభల్లో మహిళా శక్తిని పెంపొందించే సదావకాశాన్ని దూరం చేశారు

**-జాతీయ ప్రగతి కంటే తమ రాజకీయ సమీకరణాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందని మరోసారి నిరూపించిన కాంగ్రెస్ కూటమి**

**-పెంట్లవెల్లి గ్రామ ఉప సర్పంచ్ మూలే సంధ్యారాణి**



కొల్లాపూర్ ఏప్రిల్ 18 : (విజన్ ఆంధ్ర) : భారత చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెంచే చారిత్రాత్మక అవకాశాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని కుటుంబ పార్టీలు అడ్డుకొని సంబరాలు చేసుకోవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు పెంట్లవెల్లి ఉప సర్పంచ్ సంధ్యారాణి.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యంలో ఇదొక చీకటి రోజుగా మిగిపోతుందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే,కాంగ్రెస్ కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయి అని, కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంకా గాంధీలు మాత్రమేనా అని ఆమె ప్రశ్నించారు..? ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో డీ లిమిటేషన్ ను సాకుగా చూపి ఈ బిల్లును అడ్డుకోవడం యావత్ మహిళా లోకానికి,వారి హక్కులకు జరిగిన ఘోర అవమానంగానే భావిస్తున్నామన్నారు..

ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మహిళల జీవితాల్లో ఇది ఒక గర్వకారవైన ఘట్టంగా నిలిచేదన్నారు..ఎప్పటికైనా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు నరేంద్రమోదీ గారి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అరైవ్ అలైవ్ భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలలో హెల్మెట్ ల పంపిణీ

**-రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి**

**- ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ టి.కృష్ణ మూర్తి**

అందోల్ /సంగారెడ్డి ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖఎస్పై లవ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా అరైవ్ - అలైవ్ నినాదంతో శనివారం నాడు వట్ పల్లి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణంలోని హోప్ న్యూరో ఉ కార్డియా హాస్పిటల్ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ టి.కృష్ణ మూర్తి పాల్గొని రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా ఇద్దరు హెల్మెట్ ధరించాలని తెలిపారు.ప్రమాదం అనేది ఎప్పుడు జరుగుతుందో,ఎటువైపునుండి వస్తుందో ఎవరికీ తెలియదు.మనిషి శరీరంలో ముఖ్యమైనది మన తల భాగం కావున దాన్ని సురక్షితంగా ఉండేవిందంగా హెల్మెట్ కాపాడుతుందని అన్నారు.వారు పాత్రికేయ మిత్రులకు, పోలీస్ సిబ్బందికి హోప్ న్యూరో ఉ కార్డియా హాస్పిటల్ తరుపున హెల్మెట్ల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు, హాస్పిటల్ భాగస్వాములు శ్రీనివాస్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి

ఢిల్లీ: బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు.

ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్--2047 విజన్లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం కోరారు. అందుబాటులో ఉన్న సాంకేతికత, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక ఉత్పత్తికి ఉన్న అనుకూలతల వలన దేశ పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలకు హైదరాబాద్ కేంద్రంగా నిలవగలదని కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు. హైదరాబాద్లో హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్, ఆటో, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే మెషిన్ టూల్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్కు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ను 2034 నాటికి కాలుష్యం లేని నగరంగా మార్చే లక్ష్యంతో వాహనాలను ఈవీలుగా మార్చేందుకు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పే జాతీయ స్థాయి సంస్థలను హైదరాబాద్లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్"ను తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి : డా. సి. ఉమాగౌరి



మల్కాజిగిరి, ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ, ఉత్తమ్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్"ను శనివారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సి. ఉమాగౌరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రంగంలో జరుగుతున్న తీవ్రమైన ఉల్లంఘనలపై జిల్లా అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ఇదే కేంద్రం గతంలో "శ్రీ వెంకటేశ్వర స్కిన్, హెయిర్ అండ్ కాస్మెటాలజీ క్లినిక్" పేరిట నమోదు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తూ, 02.09.2024న నిర్వహించిన తనిఖీల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం మరియు అలోపతి చట్టం--2010కు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు గుర్తించబడిందని తెలిపారు. 2019 జూలై నుండి నడుస్తున్న ఈ కేంద్రం తప్పుడు, నకిలీ పత్రాలు సమర్పించినట్లు తేలడంతో అప్పట్లో సీజ్ చేసినట్లు చెప్పారు. అయితే అదే యాజమాన్యం "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పేరుతో మళ్లీ రిజిస్ట్రేషన్ (రిజి. నెం: 2306/2024) పొందిన పుటికీ, ఫిర్యాదుల నేపథ్యంలో, తాజా తనిఖీల్లో మరింత తీవ్రమైన ఉల్లంఘనలు బయట పడ్డాయన్నారు. ఈ తనిఖీ లలో మేనేజింగ్ డైరెక్టర్ శ ఎస్. సుజితకు తగిన వైద్య అర్హతలు లేకపోయినా బోటాక్స్, పి.ఆర్.పి., లేజర్ హెయిర్ రిమూవల్, ఫిల్లర్స్, థ్రెడ్ లిఫ్ట్, మెసోథెరపీ వంటి సున్నితమైన వైద్య ప్రక్రియ లను అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించా మని చెప్పారు. ఇవి ప్రజల ఆరోగ్యానికి ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగించే సేవలుగా స్పష్టం చేశారు. పేషెంట్ల నుండి ఒక్కో సిట్టింగ్‌కు రూ.18,000 వరకు వసూలు చేస్తూ, మొత్తం ప్యాకేజీల రూపంలో పెద్ద మొత్తాలను ముందు గానే వసూలు చేస్తున్నట్లు బాధితులు తమకు వెల్లడించారని ఆమె తెలిపారు. ఇది వైద్య నైతికతకు విరుద్ధమే కాకుండా, ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడం అన్నారు. ఈ చర్యలు నేషనల్ మెడికల్ కమిషన్ చట్టంలోని సెక్షన్లు 20, 22, 34, 54కు వ్యతిరేకంగా ఉండటంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతను తీవ్రంగా ప్రమాదంలోకి నెడుతున్నట్లు నిర్ధారించబడిందన్నారు. దీంతో ఆ కేంద్రాన్ని వెంటనే సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. అదే విధంగా, ఏఎస్ రావు నగర్‌లోని "ట్రైకోవియా హెయిర్, స్కిన్ అండ్ లేజర్ క్లినిక్" పై తనిఖీలలో, డా. నాజియా పేరుతో నడుస్తున్న ఈ కేంద్రంలో డా. ప్రణవి (బీడీఎస్) స్కిన్, ఫేస్ సంబంధిత వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఆమెకు ఆ సేవలు నిర్వహించడానికి అవసర మైన అర్హతలు లేవని, ఆ క్లినిక్‌ను కూడా సీజ్ చేశామని చెప్పారు. కేవలం రిజిస్ట్రేషన్ ఉండటం సరిపోదు. ప్రతి వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే, చట్టబద్ధ నిబంధనల ప్రకారం మాత్రమే అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి సూచించారు. ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు" అని ఆమె హెచ్చరించారు.

## మహిళలకు సగ భాగమని నీతులు చెప్పే రాజకీయ చదరంగంలో మహిళల రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి : చీకూరి లీలావతి



విజన్ ఆంధ్ర (18)హైదరాబాద్. : రాష్ట్రంలో మహిళా హక్కులపై పోరాటం చేస్తున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి. మహిళల రిజర్వేషన్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన పార్టీలకు మహిళలు తమ ఓటు హక్కుతోనే తగిన బుద్ధి చెప్పాలని, మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోయిన సందర్భంలో విపక్ష పార్టీల నాయకులు చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేయడం వారి అసలు వైఖరిని బయట పెట్టిందని, మహిళలకు దేశంలో సగభాగం స్థానం ఉ ందని చెప్పే నాయకులు కనీసం 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికే తీవ్రంగా వ్యతిరేకించడం విచార కరమని, ఈనేపథ్యంలో మహిళలందరూ ఒక్కటిగా నిలబడి తమ ఓటు ద్వారానే తగిన సమాధానం ఇవ్వాలని, మహిళా హక్కులను నిర్లక్ష్యం చేసిన పార్టీలపై నిరసనగా ఈరోజును బ్లాక్ డే గా పాటించాలని కూడా పిలుపు నిచ్చారు

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

**-33 శాతం రిజర్వేషన్లు మహిళా లోకానికి గొప్ప వరం**

**తుర్కయాంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి**

**తుర్కయంజాల్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర ): మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టడం చారిత్రాత్మకమని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ జెహెచ్ఎంసీ 53,56 డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 33 శాతం రిజర్వేషన్లతో మహిళా నేతృత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులు అని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కిందని, మహిళలందరినీ ఓడించినందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకుంటుందని, ప్రతి తల్లి, అక్కా, చెల్లి ఇలా అందరికీ ఇది అవమానకరమైన రోజు అని అన్నారు. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమికి బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే కావచ్చు అని అన్నారు. డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బీజేపీకి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారని, 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తాను' అని ఒకరికొకరు డ్రామాలాడుతున్నారని అన్నారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు మండిపడ్డారు. 33 శాతం రిజర్వేషన్లు మహిళాలోకానికి గొప్ప వరం లాంటిదని, దీనివల్ల నిర్ణయాధికారాల్లో మహిళలు భాగస్వామ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నరసింహా గౌడ్, కొండ్రు పురుషోత్తం, కంధాల బల్‌దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, లక్ష్మి, బిక్షపతి, మల్లెల ప్రేమ్, కొలన్ రవీందర్ రెడ్డి, నందగిరి, సురేష్, గుండా కృష్ణ, కంచమోని దాసు, ధారా వెంకటేష్, నాగరాజు, మారగోని విశాల్, కొమ్మం శివ తదితరులు పాల్గొన్నారు.